# రగులుతున్న రామన్నపేట

**రామన్నపేట, అక్టోబర్ 22 :** రామన్నపేటలో అదానీ గ్రూపు ఏర్పాటు చేయాలని చూస్తున్న అంబుజా సిమెంట్ కర్మాగారంపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. అంగ బలం, అర్థ బలంతో పరిశ్రమను తీసుకొచ్చి తమ నెత్తిన కాలుష్య కుంపటిని పెడుతామంటే ఊరుకునేది లేదని రామన్నపేట మండల ప్రజానీకం తేల్చి చెబుతున్నది. ఇక్కడి పర్యావరణాన్ని, జనజీవనాన్ని ఫణంగా పెట్టి కార్పొరేట్‌కు రెడ్ కార్పెట్ వేస్తుంటే చూస్తూ ఊరుకోబోమని స్పష్టం చేస్తున్నది. ఈ మేరకు కొద్ది రోజుల నుంచి నిర్విరామంగా వివిధ రూపాల్లో ఆందోళనలు కొనసాగుతున్నాయి. గ్రామ గ్రామాన నిరసనలు వెల్లువెత్తాయి. పాఠశాల విద్యార్థులను నుంచి సబ్బండ వర్గాల ప్రజలు ఈ పోరాటంలో స్వచ్ఛందంగా భాగస్వాములు అవుతున్నారు. ఈ క్రమంలో అంబుజా సిమెంట్ కంపెనీ ఏర్పాటుపై బుధవారం ప్రజాభిప్రాయ సేకరణను అధికారులు ఏర్పాటు చేయగా, సమావేశానికి హాజరై ఫ్యాక్టరీ వద్దని చెప్పేందుకు మండలంలోని దాదాపు అన్ని గ్రామ ప్రజలు సిద్ధమవుతున్నారు.

రామన్నపేట మండల రెవెన్యూ పరిధిలోని రామన్నపేట, కొమ్మాయిగూడెం, సిరిపురం గ్రామాల పరిధిలో సుమారు 300 ఎకరాల భూమిని డ్రైపోర్ట్, లాజిస్టిక్ పార్క్ పేరుతో అదానీ కంపెనీ రైతుల నుంచి కొనుగోలు చేసింది. అందులో 66 ఎకరాల్లో అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తామని, ఈ నెల 23న ప్రజాభిప్రాయ సేకరణ ఉంటుందని ప్రకటన వెలువడడంతో ప్రజలు భయాందోళనలో పడ్డారు. డ్రైపోర్ట్, లాజిస్టిక్ పార్కుతో రామన్నపేట మండలానికి మేలు జరుగుతుందని, యువకులు, నిరుద్యోగులు ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని సంతోషంగా ఉన్న ప్రజల్లో సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు చేస్తామన్న వార్త పిడుగులా పడింది. దాంతో ఎక్కడ నలుగురు కలిసినా ఇదే చర్చ కొనసాగుతున్నది. ఇప్పటికే మూసీ కాలుష్య జలాలతో ప్రజలు, రైతులు అల్లాడుతున్నారు.

పంటలు సరిగ్గా పండడం లేదు. ఇది చాలదన్నట్లు ఇప్పుడు సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు చేస్తామనడంతో రైతుల వెన్నులో వణుకు మొదలైంది. గీత, నేత, మత్స్యకారులతోపాటు వివిధ వృత్తిదారులు, యువకులు, విద్యార్థులు, అఖిల పక్ష నాయకులు పర్యావరణ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో వివిధ రూపాల్లో నిరసనలు తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు సమర్పించారు. మెయిల్స్ పంపారు. అవగాహన సదస్సుల్లో క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగహన కల్పించి చైతన్య పరిచారు. అదానీ కంపెనీ పొందుపరిచిన నివేదికలో 10 కిలో మీటర్ల మేర సిమెంట్ కంపెనీ ప్రభావం ఉంటుందని తెలుపడడంతో రామన్నపేట, కొమ్మాయిగూడెం, సిరిపురం, వెల్లంకి, సర్నేనిగూడెం, నీర్నెంముల, లక్ష్మాపురం, బోగారం, నిదానపల్లి, తుమ్మలగూడెం, జనంపల్లి, ఇస్కిళ్ల, పల్లివాడ, ఉత్తటూరుతోపాటు చిట్యాల మండలంలోని చిట్యాల, పెద్దకాపర్తి, వెలిమినేడు, శివనేనిగూడెం గ్రామాల ప్రజలు తీవ్ర ఆందోళనలో ఉన్నారు.

**ముక్త కంఠంతో వ్యతిరేకించాలని అఖిల పక్షం పిలుపు**

అంబుజా సిమెంట్ పరిశ్రమ ఏర్పాటుపై జరిగే ప్రజాభిప్రాయ సేకరణను ప్రజలు ముక్త కంఠంతో వ్యతిరేకించాలని అఖిల పక్షం నాయకులు పిలుపునిచ్చారు. రాజకీయాలకు అతీతంగా ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు ఒక్కటై కాలుష్య పరిశ్రమను అడ్డుకోవాలని కోరుతున్నారు. పరిశ్రమ ఏర్పాటు మూలంగా రామన్నపేట మండల ప్రజల భవిషత్ ప్రశ్నార్థకంగా మారిందన్నారు. కన్న తల్లి వంటి పల్లెలను కాలుష్య కాసారం నుంచి కాపాడుకుందామంటున్నారు. మరోవైపు సిమెంట్ పరిశ్రమ ఏర్పాటును నిరసిస్తూ అఖిల పక్షం బుధవారం రామన్నపేట బంద్‌కు పిలుపునిచ్చారు. దాంతో వ్యాపారులు, విద్యాసంస్థలు, వివిధ వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా బంద్ పాల్గొని మద్దతు తెలిపేందుకు సిద్ధమవుతున్నారు.

**ప్రజాభిప్రాయ సేకరణకు ఏర్పాట్లు**

అదానీ గ్రూప్‌కు చెందిన అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటుపై పరిశ్రమ ప్రతిపాదిత ప్రాంతంలో ప్రజాభిప్రాయ సేకరణకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. షామియానాలు, కుర్చీలు వేశారు. వాహనాల పార్కింగ్ కోసం స్థలం చదును చేశారు. ప్రజాభిప్రాయ సేకరణకు వచ్చే ప్రజలు ఒకే మార్గంలో వచ్చి వెళ్లే విధంగా చేసి మిగతా రోడ్లను ట్రెంచ్ చేశారు. అవంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్త్ ఏర్పాటు చేశారు.






నవభూమి
నల్లగొండ
అనుబంధం
23 అక్టోబర్,2024 బుధవారం పేజీలు:4
www.epaper.navabhoomi.in


# రేపు సూర్యాపేటకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ రాక

- కలెక్టరేట్‌లో కవులు, కళాకారులతో పరిచయ కార్యక్రమం
- శాఖల వారీగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు తెలుసుకునే అవకాశం
- అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశం



**సూర్యాపేట-నవభూమిబ్యూరో :** గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ గురువారం సూర్యాపేటకు రానున్నట్లు కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో గవర్నర్ పర్యటనపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గురువారం ఉదయం 10.30 గంటలకు గవర్నర్ సూర్యాపేట కలెక్టరేట్‌కు చేరుకుంటారని తెలిపారు. 11.30 గంటలకు వరకు జిల్లా అధికారులతో పరిచయ కార్యక్రమం ఉంటుందని, అనంతరం శాఖల వారీగా లక్ష్యాలను వివరించేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలని సూచించారు. 11.30 గంటల నుంచి 12.30 గంటలకు జిల్లాలోని కవులు, కళాకారులతో పరిచయ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఆ



మేరకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు, పర్యాటక వివరాలను తెలిపేలా 5 స్టాల్స్ ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో డీఆర్డీఓ అప్పారావు, డీఈఓ అశోక్, డీయంహెచ్ఓ డాక్టర్ కోటాచలం, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# బుద్ధవనానికి ప్రాధాన్యం ఇవ్వడం గర్వకారణం

## పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి

**నాగార్జునసాగర్-నవభూమి:** బుద్ధవనానికి ప్రాధాన్య మిస్తూ రామప్ప ఆలయం, గోల్కొండ కోటలతో ఏర్పాటుచేసిన స్టాల్‌ను కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత ప్రారంభించడం గర్వకారణమని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన పటేల్ రమేషరెడ్డి అన్నారు. బీహార్ రాష్ట్ర రాజధాని పాట్నాలో మంగళవారం జరిగిన ట్రావెల్ ట్రేడ్ ఫెయిర్‌లో రాష్ట్రం తరుపున ఏర్పాటు చేసిన బుద్ధవనం స్టాల్‌ను మంత్రి ప్రారంభించినట్లు రమేష్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రిని బుద్ధవనం సందర్శనకు ఆహ్వానించగా సానుకూలంగా స్పందించినట్లు ఆయన పేర్కొన్నారు. బుద్ధవనం విశేషాలను కేంద్ర మంత్రికి



కన్సల్‌టెంట్ ఈమని శివనాగిరెడ్డి వివరించారు.

## తెలంగాణ నాన్ గెజిటెడ్ పంచాయతీ కార్యదర్శుల ఫోరం సంయుక్త కార్యదర్శిగా



**మిర్యాలగూడ అక్టోబర్ 22 :** తెలంగాణ నాన్ గెజిటెడ్ పంచాయతీ కార్యదర్శుల ఫోరం సంయుక్త కార్యదర్శిగా మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామపంచాయతీ కార్యదర్శిగా సోమిడి గాయత్రి, కార్యనిర్వహక కార్యదర్శిగా ఉట్లపల్లి కార్యదర్శి పి. యాదగిరిని నియమిస్తూ ఫోరం ఉపాధ్యక్షుడు, ఎన్నికల అధికారి కె. దశరథ ఆదేశాలు జారీ చేశారు. వీరు ఆయా పదవుల్లో 3 ఏళ్లపాటు కొనసాగుతారని తెలిపారు. వారి ఎన్నిక పట్ల పలువురు కార్యదర్శులు హర్షం ప్రకటించారు. కార్యదర్శుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని వారు అన్నారు

## కన్నతల్లిని ఇంటి నుండి గెంటిన కుమార ఘనులు

### సబ్ కలెక్టర్ నారాయణ అమిత్‌ను ఆశ్రయించిన తల్లి



**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 22 :** కన్న కొడుకులు ఇంటి నుండి తల్లిని కొడుకులు వెళ్లగొడితే వృద్ధాశ్రమంలో చేర్పించిన మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ఔదార్యం చాటుకున్నారు. కన్న కొడుకులకు ఆ తల్లి భారమైంది వృద్ధాప్యంలో అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న ఆమెను ఆదరించాల్సింది పోయి ఇంట్లో నుండి గెంటీ వేసిన అమానవీయ సంఘటన జరిగింది. నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం కొండ్రపోల్ గ్రామానికి చెందిన సాడోజు లక్ష్మమ్మకు ఇద్దరు కుమారులు నరసింహచారి, వినోద్ చారిలు ఎలక్ట్రిషియన్ గా పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఇటీవల లక్ష్మమ్మ అనారోగ్యానికి గురికావడంతో ఆసుపత్రిలో ఎల్చేర్పించిన కుమారులు ఆమె పేరు మీద ఉన్న భూమిని తనఖా బెట్టి డబ్బులు తెచ్చుకున్నారు. వాటర్ బాటిల్ నుండి లెక్క కట్టి ఆమె డబ్బులను వాడుకున్నారు. గత కొంతకాలం నుండి తిండి పెట్టకపోగా వేధింపులకు గురి చేస్తున్నారు. అంతేగాక ఆసుపత్రి నుండి ఇంటికి వచ్చిన తల్లి లక్ష్మమ్మని సాకలేమని భార్యల చేత ఇంటి నుండి వెళ్లగొట్టారు. దిక్కుతోచని స్థితిలో మంగళవారం లక్ష్మమ్మ మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ అమిత్ ను ఆశ్రయించింది. తన కొడుకులు తన ఆలన పాలన చూడకపోగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసింది తన కుమారులపై చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయవలసిందిగా కోరింది. దీంతో స్పందించిన సబ్ కలెక్టర్ ఆమెను తాత్కాలికంగా మిర్యాలగూడ మండలం అవంతిపురం వృద్ధాశ్రమంలో ఉండమన్నారు. కొడుకులను పిలిచి మాట్లాడుతానని, న్యాయం చేస్తానని చెప్పారని ఆమె తెలిపారు.

## అయోడిన్ లోపంతో ఎదుగుదల సమస్య

**భువనగిరి–నవభూమి :** అయోడిన్ లోపంతో ఎదుగుదల, థైరాయిడ్ సమస్యలు వస్తాయని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎల్ యశోద అన్నారు. గ్లోబల్ అయోడిన్ డెఫిషియన్సీ డిజార్డర్ ప్రివెన్షన్ సందర్భంగా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రము భువనగిరిలో సమావేశము ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ అయోడిన్ ఆవశ్యకతను తెలుపుతూ గొంతు భాగములో థైరాయిడ్ గ్రంధి ఉంటుందని దీనికి తగిన మోతాదులో అయోడిన్ అందించకపోతే గాయిటర్ లేదా గొంతువాపు వ్యాధి వస్తుందని ప్రతిరోజు 5 గ్రాముల ఉప్పు 150 మిల్లీగ్రాముల అయోడిన్ అవసరమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎమ్ సుమన్ కల్యాణ్ డాక్టర్లు, వైద్య సిబ్బంది ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఖాతాదారులకు నాణ్యమైన సేవలు అందించడంలో

# అర్బన్ బ్యాంక్ ముందుంది

- ఘనంగా పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ 27వ వార్షికోత్సవం
- అవగాహన ర్యాలీలో పాల్గొన్న అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్

**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి అక్టోబర్ 22 :** భూదాన్ పోచంపల్లి అక్టోబర్ 22 మరో కిరణాలుస్థాపించిన 27 సంవత్సరాల ఉమ్మడి నల్గొండ జిల్లా, రంగారెడ్డి జిల్లాలో 10 బ్రాంచ్లను ఏర్పాటు చేసుకొని ఎన్నో జాతీయ అవార్డులను కైవసం చేసుకుంటూ ఖాతాదారుల నమ్మకముతో అభివృద్ధి పథంలో పోచంపల్లి కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ ముందుందని చైర్మన్ తడక రమేష్ అన్నారు. పురపాలక కేంద్రంలో మంగళవారం పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ 27వ హర్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పది రూపాయల నాణెల పై దుకాణదారులకు, ప్రజలకు చెల్లుబాటు అవుతున్నాయని అవగాహన ర్యాలీ కార్యక్రమం నిర్వహించగా చైర్మన్ సిబ్బందితో కలిసిర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి దుకాణదారుడు దగ్గరికి వెళ్లి పది రూపాయలు, ఇరవై రూపాయల నాణెం చెల్లుబాటులో ఉన్నాయని ఆర్బిఐ వీటికి అనుమతి ఇచ్చిందని పుకార్లను నమ్మకుండా నాణెం లావాదేవీలు జరుపుకోవాలని వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోచంపల్లి కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ప్రైవేట్ బ్యాంకుల్లో తెలంగాణలోని సాంకేతిక పరమైన సేవలన అర్బన్ బ్యాంక్ మొదటి స్థానంలో కొనసాగుతుందని ఆయన తెలిపారు. దీనితోపాటు ఎన్నో జాతీయ అవార్డులను కైవసం దూసుకుపోతుందని ఆయన తెలిపారు. రానున్న రోజుల్లో మరో 4శాఖలను ఏర్పాటు చేయడానికి అర్బన్ బ్యాంక్ సిద్ధంగా ఉందని ఆయన అన్నారు. ఖాతాదారుల నమ్మకంతోనే గత 27




సంవత్సరాలుగా అభివృద్ధి చెందుతుందని అదే ఖాతాదారుల నమ్మకంతో మరింత అభివృద్ధి పరచడానికి పాలకవర్గం సిద్ధంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ బ్యాంక్ సీఈవో సీత శ్రీనివాస్, వైస్ చైర్మన్ భారత రాజేంద్రప్రసాద్, డైరెక్టర్లు కర్నాటిబాలసుబ్రమణ్యం, ఏలే హరి శంకర్, సూరపల్లి రమేష్, రాపోలు వేణు,కొండమడుగు ఎల్ల స్వామి, గుండు కావ్య, కర్నాటిభార్గవి, మేనేజర్ రాచకొండ మధుసూదన్, మేనేజర్ రచ్చ శ్రీనివాస్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కలెక్టరేట్‌ను ముట్టడించిన బీసీ సంఘం విద్యార్థులు



**భువనగిరి–నవభూమి :** ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్షిప్ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేస్తూ బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టరేట్‌ను ముట్టడించారు. ఆర్ .కృష్ణయ్యకు సంబంధించిన విద్యార్థి సంఘం పిలుపు మేరకు భారీ సంఖ్యలో విద్యార్థులు కలెక్టరేట్‌కు తరలివచ్చారు. సుమారు గంటసేపు కలెక్టరేట్ ఎదుట బైఠాయించారు. బోధన రుసుములను చెల్లించి నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. పోలీసులు వారికి నచ్చచెప్పి పంపించారు. అనంతరం అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. సభ్యత్వ నమోదును వేగవంతం చేయండి. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని భాజపా రాష్ట్ర నాయకులు తల్లోజు ఆచారి అన్నారు. భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా సభ్యత నమోదు సమీక్ష సమావేశం జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ అధ్యక్షతన స్థానిక ఎంఎన్ఆర్ ఫంక్షన్ హాల్లో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి పాల్గొన్న మాట్లాడుతూ జిల్లాకేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలని కోరారు. 27వ తేదీ వరకు సభ్యత్వం పూర్తి చేసి బూత్ కమిటీలు మండల కమిటీలు రాష్ట్ర కమిటీలు వేయడానికి నాయకులు కార్యకర్తలు పూర్తి సమయం ఇచ్చి పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా



ప్రబారి చాడ శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతన శెట్టి రవీందర్, దాసరిమల్లేశం, పడాల శ్రీనివాస్, జిల్లా సభ్యత ప్రముఖ రాచకొండ కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శులు చందా మహేందర్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలి విద్యార్థి దశ చాలా కీలకమైనదని, ప్రతి విద్యార్థి చదువు పైన దృష్టి సారించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు కే. జెండగే అన్నారు. మంగళవారం రోజున రాజపేట మండలం పాముకుంట గ్రామములోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల , కాషాగూడెం లోని ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టర్ పాఠశాలలను సందర్శించి పరిసరాలను పరిశీలించారు. పాఠశాల లోని మౌళిక వసతుల ఏర్పాట్లు ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా చేపట్టిన పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని అన్నారు. భారతీయ జనతా మహిళా మోర్చా ఆధ్వర్యంలో నిరసన. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు ఆడపిల్లలకు రక్షణ కరువైంది మాధురి విమర్శించారు. భువనగిరి పట్టణంలో ఈనెల 14న బాలసదనలో పది సంవత్సరాల బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడిన వెంకటరెడ్డి అనే వ్యక్తిని కఠినంగా శిక్షించాలని భువనగిరిలో మంగళవారం సాయంత్రం రా స్తారోకో చేశారు. కార్యక్రమం పేరుతో సమయం దాటిపోయిన తర్వాత కూడా సాయంత్రం 7:30 నిమిషాలకు బాల సదన్ లోకి అనుమతి ఇచ్చిన అధికారులను వెంటనే శిక్షించాలని డిసిపిఓ సైదులు యొక్క సర్వీస్ రిమూవల్ చేయాలని మాధురి డిమాండ్ చేశారు..

## నాయకుడు నారాయణ రాఘవరెడ్డి పార్థివదేహానికి ఘన నివాళి

**పెన్‌ పహాడ్‌ అక్టోబరు 22. ( నవభూమి ) :** పెన్ పహాడ్ మండలం నారాయణ గూడెం గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకుడు నారాయణ రాఘవరెడ్డి (68). మంగళవారం అనారోగ్యంతో మరణించాడు. ఈయనకు భార్య పద్మ. ఒక కుమారుడు నవీన్ రెడ్డి. కూతురు. స్వప్న ఉన్నారు. ఈయన అంతక్రియలో సిపిఎం జిల్లా కార్యదర్శి. మల్లు నాగార్జున రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. విద్యార్థి దిశ నుంచి సిపిఎం పార్టీలో ఉంటూ తుది శ్వాస విడిచే వరకు రాఘవరెడ్డి పార్టీ బలోపేతం కొరకు నిర్విరామ కృషి చేశాడని తెలిపారు. ఆయన మరణం పార్టీకి చాలా నష్టమన్నారు. స్మశాన వాటికలో రాఘవరెడ్డి మృతదేహంపై ఎర్రజెండా కప్పి పూలమాలవేసి సంతాపం తెలిపారు. ఈ అంత్యక్రియల్లో.... సిపిఎం నాయకులు. నెమ్మాది వెంకటేశ్వర్లు. శేఖర్. స%శీ%కరమద్ది ఇంద్రారెడ్డి. నాగిరెడ్డి. శ్రావణ్ రెడ్డి. షేక్ సైదులు. జహంగీర్. ధనియాకుల శ్రీనివాస్. కాంగ్రెస్ నాయకులు.. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు. తూముల సురేష్ రావు. నారాయణ ప్రవీణ్ రెడ్డి. మండలి పిచ్చయ్య. బీఆర్ఎస్ నాయకులు.. నాతాల జానకి రామ్ రెడ్డి. మాజీ సర్పంచ్ మండలి మల్లయ్య.. అడ్వకేట్ నారాయణ పిచ్చి రెడ్డి. సంకరమద్ది నిరంజన్ రెడ్డి సత్యనారాయణ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి. పలువురు నాయకులు పాల్గొన్నారు.

## అక్రిడేషన్లతో సంబంధం లేకుండా జర్నలిస్టులందరికి ఇండ్ల స్థలాలు కేటాయించాలి

### డిజెఎఫ్ తిరుమలగిరి మండలకమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత




**తిరుమలగిరి, నవ భూమి, అక్టోబర్ 22, సూర్యాపేట జిల్లా :** డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (డి జే ఎఫ్) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు డి జె ఎఫ్ తిరుమలగిరి మండలాధ్యక్షుడు నీర్మాల బాలకృష్ణ ఆధ్వర్యంలో అక్రిడేషన్లతో సంబంధం లేకుండా, చిన్న పెద్ద అనే తరతమ్యాలు లేకుండా క్షేత్ర స్థాయిలో పనిచేసే జర్నలిస్టులందరి ప్రభుత్వం ఇండ్ల స్థలాలు కేటాయించాలని తిరుమలగిరి మండల తహసీల్దార్ కు వినతిపత్రం ఇవ్వనైనది. ఈ కార్యక్రమం లో డి జె ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం డి రెహమాన్ అలీ, జిల్లా నాయకులు ఎస్.కె చాంద్ పాషా గౌరవ అధ్యక్షులు చిలుకల ప్రకాష్, మండల ప్రధాన కార్యదర్శి ఉడుగు సుధాకర్, ఉపాధ్యక్షులు పత్తేపురం విజయ్, సంతోష్, వెంకన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## భూవివాదంతో అన్నను హత్యచేసిన కేసులో తమ్ముడికి జీవితఖైదు

**మిర్యాలగూడ అక్టోబర్ 22 :** భూమి పంచాయతీ మనసులో పెట్టుకుని అనుముల మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన అన్న అలుగుల వెంకట్ రెడ్డిని హత్య చేశారన్న ఆరోపణలు రుజువు కావడంతో నిందితుడు, తమ్ముడు ఆలుగుల చిన్న జంగారెడ్డికి యావజ్జీవ కారాగార శిక్ష, రూ.5,000లు జరిమానాను మిర్యాలగూడ ఐదో అదనపు జిల్లా సెషన్స్ జడ్జి జి.వేణు మంగళవారం విధిస్తూ తీర్పునిచ్చారు. జూన్ 12, 2018న హతుడి భార్య అలుగుల సుజాత తన భర్త వెంకట్ రెడ్డి పొలం వద్ద చనిపోయి ఉన్నాడని హాలియ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో అప్పటి సిఐ ధనుంజయ, ఎస్ఐ సతీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. 19 మంది సాక్షులను విచారించారు. ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెంకటరమణారెడ్డి వాదించగా, లైజన్ ఆఫీసర్ చెరుపల్లి సైదులు, కోర్టు పిసి కె. వెంకన్న సహకరించారు. వెంకట్ రెడ్డి, జంగారెడ్డిలు అన్నదమ్ములని పోలీసులు తెలిపారు.

### హైకోర్టు ఆదేశాలతో జేత్యాతండాలో రోడ్డుకు అడ్డమున్న గోడను

# కూల్చేందుకు అధికారులు

◆ అడ్డుకున్న గిరిజన మహిళలు సాయంత్రం కూల్చేందుకు సహకారం





**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 22 :** నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలంలోని జేత్యాతండా గ్రామంలో రెండు కులాల మధ్య బేధాభిప్రాయాలు రావడంతో గత 40 సంవత్సరాల నుండి నడిచే రోడ్డుకు అడ్డంగా అందులో ఒక కులస్తులు గోడ కట్టారు. దీంతో గ్రామంలో కొన్ని నెలలుగా ఉద్రిక్తత చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే జేత్యాతండా గ్రామంలో గిరిజన కాలనీ నుండి బీసీ కాలనీకి పురాతన రోడ్డు ఉంది. అదే రోడ్డును గత సర్పంచ్ కాలంలో సీసీ రోడ్డు వేసి అభివృద్ధి చేశారు. కాగా గిరిజనులు ఆ రోడ్డు నుండి బీసీలు నడవవద్దని రోడ్డుకు అడ్డంగా 6 నెలల క్రితం గోడ కట్టారు. బీసీ కాలనీకి వెళ్లేందుకు మరో రోడ్డు లేదు. దీంతో బీసీ కాలనీవాసులు జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అయినా సమస్య సమస్యగానే ఉండి పోయింది. సమస్య తీరకపోవడంతో గత కొన్ని నెలలుగా గ్రామంలో రెండు కులాల మధ్య అశాంతి నెలకొంది. దీంతో బీసీలు న్యాయ పోరాటానికి దిగారు. హైకోర్టులో పిటీషన్ వేయడంతో విచారణ జరిపి గోడను కూల్చి వేయాలని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి ఆదేశాలు జారీ చేసింది. కలెక్టర్ మంగళవారం రోడ్డుకు అడ్డంగా నిర్మించిన గోడను తొలగించాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్‌ను ఆదేశించారు. సబ్ కలెక్టర్ ఆదేశాల మేరకు డీఎస్పీ కె.రాజశేఖర్‌రాజు, డీఎల్‌పీఓ రాఘవరావులు పోలీసు బందోబస్తుతో మంగళవారం ఉదయం గోడ కూల్చేందుకు గ్రామానికి వెళ్లారు. గిరిజన మహిళలు అధికారులను అడ్డుకోని గోడ కూల్చితే క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్య చేసుకుంటామని బాటిళ్లు పట్టుకోని అధికారులకు తేల్చి చెప్పడంతో వారు వెనుదిరిగారు. విషయాన్ని కలెక్టర్‌కు ఫోన్‌లో వివరించగా హైకోర్టు ఆదేశాలు అమలు చేయాల్సిందేనని గట్టిగా చెప్పడంతో సాయంత్రం అధికారులు గ్రామానికి వెళ్లి ఈ విషయంలో కలెక్టర్ సీరియస్‌గా ఉన్నారని సహకరించకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని నచ్చజెప్పడంతో ఎట్టకేలకు గోడ కూల్చేందుకు గిరిజనులు సహకరించడంతో జేసీబీతో గోడను కూల్చివేశారు. దీంతో గత 6 నెలలుగా వివాదంగా మారిన రోడ్డుకు అడ్డుగా ఉన్న గోడను ప్రశాంతంగా కూల్చివేయడంతో అధికారులు, గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎన్.హరిబాబు, ఆర్ఐ సత్యనారాయణ, ఎంపీడీఓ ఎం.శేషగిరిశర్మ, సీఐ కె.వీరబాబు, ఎస్ఐ లోకేష్ పాల్గొన్నారు.

### అమ్మ ఆదర్శ పాఠశాల పనులను

# ఈనెల 25 లోపల పూర్తి చేయాలి

◆ జిల్లా విద్యాధికారి సత్యనారాయణ

◆ తరగతి గదిలో విద్యార్థులతో మాట్లాడుతున్న విద్యాధికారి సత్యనారాయణ

**భూదాన్‌ పోచంపల్లి నవభూమి ప్రతినిధి అక్టోబర్ 22 :** జిల్లా వ్యాప్తంగా అమ్మ ఆదర్శ పాఠశాలలో కొనసాగుతున్న పరులు ఈనెల 25 లోపల పూర్తి చేయాలని జిల్లా విద్యాధికారి సత్యనారాయణ తెలిపారు. పురపాలక కేంద్రంలో మంగళవారం జిల్లా పరిషత్ ప్రాథమిక ఉన్నత బాలికల పాఠశాలను ఆయన ఆస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక పాఠశాలలో వంట గదిలో తో పాటు మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం తరగతి గదిలో పరిశీలించిన విద్యార్థులతో ముచ్చటించారు అనంతరం. పాఠశాలలో తిరుగుతూ ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా పదో తరగతి పరీక్షల్లో ఉన్నత ఫలితాలను రాబట్టే విధంగా ఉపాధ్యాయుల కృషి చేయాలని ఆయన కోరారు. దీనికి అనుగుణంగా నిన్నటి నుండి జిల్లా వ్యాప్తంగా పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేకత తరగతులు కొనసాగిస్తున్నామని ఆయన అన్నారు. జిల్లా వ్యాప్తంగా దాదాపుగా ఉపాధ్యాయుల బదిలీ పూర్తయిందని ఆయన తెలిపారు. మధ్యాహ్న భోజనానికి సంబంధించిన బకాయి బిల్లులు త్వరలోనే అందించనున్నామని కాగా ఎనిమిది, తొమ్మిది, పదో తరగతి వరకు గ్రుడ్డు సంబంధించిన రేటు ప్రభుత్వం ఇంకా నిర్ణయించలేదని అది వచ్చిన వెంటనే పూర్తిస్థాయిలో మధ్యాహ్న భోజనానికి సంబంధించిన బకాయిలు అందిస్తామని ఆయన తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించే విధంగా ఉపాధ్యాయులు పర్యవేక్షించాలని ఆయన అన్నారు ఈ సంవత్సరం పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా విద్యార్థులను సిద్ధం చేయాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో వీరితోపాటు మండల విద్యాధికారి పి. ప్రభాకర్ ప్రధానోపాధ్యాయులు రాజారెడ్డి, తదితరులు ఉన్నారు.



# యాదాద్రికి ఎంఎంటీఎస్ రైలు



**యాదగిరిగుట్ట-నవభూమి :** తెలంగాణలో పేరొందిన యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి పుణ్యక్షేత్ర సందర్శనకు రాష్ట్ర రాజధాని నుంచి వచ్చే యాత్రికులకు సునాయాస ప్రయాణానికి ఎంఎంటీఎస్ రైలు సదుపాయం కేంద్ర ప్రభుత్వ సహకారంతో అందుబాటులోకి రానుంది. నగర శివారులోని చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను ఇటీవల సందర్శించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అక్కడే వెల్లడించిన మాటలతో యాదాద్రి ఆలయ భక్తుల్లో ఆశలు చిగురించాయి. 2016లో ప్రతిపాదన ద్వారా నగరం నుంచి ఎంఎంటీఎస్ రైలు మార్గాన్ని యాదాద్రి రైల్వేస్టేషన్ వరకు నిర్మించే పథకం మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ వరకే పరిమితం చేశారు. వ్యయ భారంలో రాష్ట్ర ప్రభుత్వం భాగస్వామ్యం వహించాక తాత్సారం చేయడం వల్ల మరో 33 కి.మీ రైలు మార్గం నిర్మితం కాలేదు. రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించక పోవడంతో కేంద్ర ప్రభుత్వమే మొత్తం వ్యయభారం భరించేందుకు గతేడాదిలోనే నిర్ణయించింది.సమయం ఆదా.. కేంద్ర ప్రభుత్వ నిర్ణయం ప్రకారం యాదాద్రికి వచ్చే ఎంఎంటీఎస్ రైలుమార్గం నిర్మాణానికి శ్రీకారం చుట్టనున్నారు. దీంతో ప్రస్తుతం ఘట్‌కేసర్ వరకు గల సదరు రైలు మార్గం ఈ క్షేత్రానికి దగ్గరలోని యాదాద్రి పేరిట గల రాయగిరి రైల్వే స్టేషన్ వరకు ఏర్పడనుంది. ఈ మార్గంతో సికింద్రాబాద్ నుంచి ఇక్కడికి 45 నిమిషాల్లో చేరొచ్చని రైల్వే అధికారులు చెబుతున్నారు. సమయంతో పాటు రవాణా ఖర్చులు ఆదా కాగలవు. ఘట్‌కేసర్ నుంచి యాదాద్రి వరకు 33 కి.మీ రైలు మార్గానికి అవసరమయ్యే భూ సేకరణకు త్వరలోనే చర్యలు తీసుకోనున్నట్లు సమాచారం. ఈ క్షేత్ర సమీపాన గల రాయగిరి (యాదాద్రి) రైల్వే స్టేషన్‌ను స్వయంభూ పంచ నారసింహుల దివ్యాలయం నమూనాలో నిర్మించనున్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి.వ్యక్తిగత ఫొటోలు దిగొద్దుఆలయ దేవుడి ప్రతిష్ఠకు భంగం కలగకుండా, భక్తుల మనోభావాలు దెబ్బతినేలా వ్యక్తిగత ప్రాబల్యం పెంచుకునే దిశలో ఫొటోలు, వీడియో తీసుకోవడం సరి కాదని యాదాద్రి దేవస్థానం ఈవో భాస్కరరావు సోమవారం ఒక ప్రకటన జారీ చేశారు. శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయం వద్ద హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి రీల్స్ చేయడంపై మీడియాలో వచ్చిన వార్తలతో ఆలయ ఈవో భాస్కరరావు స్పందిస్తూ ఇక ముందు ఫొటోలు వీడియో తీసుకోవడం అంశాలపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన ఆవశ్యకత ఏర్పడిందన్నారు. ఆలయం వద్ద భక్తుల మనోభావాలు, భక్తుల విశ్వాసం దెబ్బతినే విధంగా వ్యక్తిగత ఫొటో, వీడియో చిత్రీకరణ చేయొద్దని పేర్కొన్నారు. భక్తి భావంతో జీవితాంతం గుర్తుండేలా ఆలయం బయట ఫొటోలు దిగడం అభ్యంతరం ఉండదన్నారు.

# అంగన్వాడి పిల్లలకు ప్రీ స్కూల్ మెటీరియల్ త్వరలో పంపిణీ

## దామరచర్ల ప్రాజెక్టు ఆఫీసర్ చంద్రకళ





**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 22** :ఐసీడిఎస్ దామరచర్ల ప్రాజెక్టు పరిధిలోని 180 అంగన్వాడి కేంద్రాలకు ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ పిల్లలకు మెటీరియల్ పంపిణీకి సిద్ధంగా ఉందని ఆ ప్రాజెక్టు ఆఫీసర్ ఎన్. చంద్రకళ తెలిపారు. మంగళవారం మిర్యాలగూడలో ప్రాజెక్టు కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ దామరచర్ల ప్రాజెక్టు పరిధిలో అడవిదేవులపల్లి, దామరచర్ల, వేములపల్లి, మాడ్గులపల్లి, త్రీపురారం మండలాలున్నాయని వాటిలో సుమారు 251 అంగన్వాడి కేంద్రాలున్నాయని వాటిలో ప్రాధమిక పాఠశాలల ప్రాంగణంలో ఉన్న 180 అంగన్వాడి కేంద్రాలకు ప్రీ స్కూల్ మెటీరియల్ బల్లలు, మ్యాట్లు, పుస్తకాలు, దుస్తులు వచ్చాయని ఆమె తెలిపారు. త్వరలో వాటిని పంపిణీ చేస్తామని ఆమె చెప్పారు.

# భారీగా గంజాయి ధ్వంసం



**భువనగిరి-నవభూమి :** ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధికి సంబంధించిన (06) ప్రోహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్‌ల పరిధిలో నమోదయిన (25) కేసులలో స్వాధీనం చేసుకుని, సీజ్ చేసిన గంజాయి, హష్ ఆయిల్ ను ఎక్సైజ్ పోలీసులు ధ్వంసం చేశారు.డ్రగ్ డిస్పోజల్ కమిటీ, నల్గొండ డివిజన్ ఉత్తర్వుల ప్రకారం ఉమ్మడి జిల్లా పరిధి లోని మూడు జిల్లాలకు 144 కిలోల గంజాయి, 4.5 కిలోల గంజాయి చాక్లెట్లు, 40మి.లి. ఆషిష్ ఆయిల్ భువనగిరి మండలంలోని తుక్కాపూర్ లో రోమా ఇండస్ట్రీస్ కాల్చివేసినట్లు తెలిపారు. నల్గొండ జిల్లా డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ప్రోహిబిషన్ %ಡ% ఎక్సైజ్ అధికారి సంతోష్, భువనగిరి జిల్లా ప్రోహిబిషన్ %ಡ% ఎక్సైజ్ అధికారి ఎస్. సైదులు, సూర్యాపేట్ జిల్లా ప్రోహిబిషన్ %ಡ% ఎక్సైజ్ అధికారి లక్ష్మణ్ నాయక్, సంబంధిత ఎస్సైలు , సిబ్బంది పాల్గొన్నారు.

# ఫిర్యాదు లేకుండా దురుద్దేశ్యపూర్వకంగా నోటీసులిచ్చారు

## మున్సిపల్ చైర్మన్ భార్గవ్

**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 22 :**మిర్యాలగూడ పట్టణం నడిబొడ్డున ఉన్న సర్వే నంబర్ 992 లో తాము కొనుగోలు చేసిన భూమి గ్రామకంఠం (ఆబాది) దిదని దురుద్దేశ పూర్వకంగా మున్సిపల్ డిఇఇ ఆ స్థలంలో ఫుట్ వేర్ షాప్ నిర్వహిస్తున్న వారికి ఫిర్యాదు లేకున్న నోటీసు ఇచ్చారని మున్సిపల్ చైర్మన్ తిరునగారు భార్గవ్ వివరించారు. తాము గ్రామకంఠం భూమి కొనలేదని వారసత్వంగా వీలునామా ప్రకారం వచ్చిన భూమిని రూ.4.5కోట్లకు బంధు, మిత్రులు కలిసి కొన్నామని వివరించారు. అబాదీ అంటే గ్రామ కంఠం కాదని, ఆ సర్వే నంబర్ లోని 8.38 ఎకరాలలో నిర్మాణాలకు నోటీసులు ఫిర్యాదు లేకుండా తనకు ఇవ్వడంలో దురుద్దేశ్యముందన్నారు. చట్టబద్దంగా ఉన్నభూమి కొనుగోలు చేశామని తెలిపారు. సమావేశంలో కొనుగోలుదారులు మన్నెం లింగారెడ్డి, ఎం. సైదిరెడ్డి, కౌన్సిలర్ మల్గం రమేష్ లున్నారు.



# నిర్వహణ లేక వాడడం వీలుకాక



**కోదాడ-నవభూమి** కోదాడ మండల పరిధిలోని మంగళితండాలో రూ.20 లక్షల వ్యయంతో వైకుంఠధామం, డంపింగ్‌యార్డు, సేంద్రియ ఎరువు తయారీ కేంద్రాన్ని పాలేరు వాగుకు ఆనుకొని ఉన్న స్థలంలో గత ప్రభుత్వం నిర్మించింది.వాగులోకి వరద వచ్చిన ప్రతిసారి నిర్మాణాలు నీట మునగడం ఇక్కడ ఆనవాయితీగా మారుతోంది. నేటి వరకు గ్రామస్థులు వీటిని ఉపయోగించుకోలేని పరిస్థితి. ఇలాంటి దృశ్యాలే కొత్తగూడెం, నల్లబండగూడెం, రెడ్లకుంటలో కనిపిస్తాయి.అభివృద్ధి కార్యక్రమాల పేరుతో ప్రజాధనం వృథాగా మారుతోంది. పనుల పేరుతో ప్రజల జేబులకు చిల్లులు పడుతున్నాయి. కోట్లు ఖర్చు పెట్టి వీటి నిర్మాణాలు చేపట్టి నిర్వహణను గాలికి వదిలేస్తున్నారు. జిల్లాలో 475 గ్రామపంచాయతీల్లో వైకుంఠధామాలు, డంపింగ్‌యార్డులు, ఎరువు తయారీ కేంద్రాలకు రూ.కోట్లు వెచ్చించి నిర్మించారు. పర్యవేక్షణ లోపం కారణంగా అవి శిథిలావస్థకు చేరాయి. రాత్రి సమయంలో అసాంఘిక కార్యక్రమాలకు నిలయాలుగా మారుతున్నాయి. మందుబాబులకు అడ్డాలుగా నిలుస్తున్నాయి.జీపీ సిబ్బంది చెత్తను సేకరించి డంపింగ్ యార్డులలో వేయడం లేదు. సేంద్రియ ఎరువు తయారీ ఊసే లేదు. వైకుంఠధామాల ఉపయోగమూ అంతంత మాత్రంగానే ఉంది. చాలా జీపీలలో చెత్తను కాల్చివేస్తూ పర్యావరణానికి హాని కల్గిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా నిర్మించిన నిర్మాణాలు గ్రామాలకు దూరంగా ఉండటం, పర్యవేక్షణ లోపం కారణంగా అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట లేకుండా పోయింది. పర్యవేక్షణ తప్పనిసరి. గ్రామ స్థాయిలో అధికారులు ప్రజలకు వీటిపై అవగాహన కల్పించి ఉపయోగించుకునేలా చర్యలు చేపట్టాలి. భవనాలు, విలువైన సామగ్రి ధ్వంసం కాకుండా సిబ్బందిని ఏర్పాటు చేయాలి. చుట్టూ రక్షణగా ప్రహరీలు నిర్మించాలి. మందుబాబులు రాకుండా జరిమానాలు విధించాల్సిన అవసరం ఉంది.అవగాహన కల్పిస్తున్నాం వైకుంఠధామాలు, డంపింగ్ యార్డులను ఉపయోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. వీటిలో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చర్యలు చేపడతాం. రక్షణగా కంచెలను ఏర్పాటు చేసి పర్యవేక్షించేందుకు చర్యలు తీసుకుంటాం.

# నిధులున్నా నిర్మాణం సున్నా



**నూతనకల్-నవభూమి :**మండలంలోని సోమ్లాతండా-సూర్యాపేట ప్రధాన రహదారి గ్రామీణ ప్రాంత ప్రజలను పట్టణానికి చేరేవేసే ప్రధాన మార్గం. సోమ్లాతండా, బక్కహేమ్లాతండా, టీక్యాతండా, తాళ్లసింగారం గ్రామాలతోపాటు సుమారు 14 ఆవాస గిరిజన ప్రాంతాల ప్రజలు నిత్యం ఈ రోడ్డువెంట ప్రయాణిస్తుంటారు.తాళ్లసింగారంలో రామసముద్రం, పక్కనే ఉన్న కందగట్ల చెరువుల అలుగు ప్రవాహాలు ఈ రెండు లోలెవల్ కల్వర్టు నుంచి వెళ్లాల్సి ఉంటుంది. వానాకాలం వచ్చిందంటే ఈ కల్వర్టుల పైనుంచి వరద వెళ్లి రాకపోకలు నిలిచిపోతాయి. కల్వర్టు అంచులు కోతకు గురవుతుంటాయి.గతేడాది ఈ లోలెవల్ కల్వర్టుల స్థానంలో వంతెనల నిర్మాణానికి ప్రభుత్వం ఒక దానికి రూ.75 లక్షలు, మరొకదానికి రూ.50 లక్షలను మంజూరు చేసింది. వీటిల్లో ఒక వంతెన నిర్మించారు. పంచాయతీరాజ్ అధికారుల ప్రణాళిక లోపంతో సామర్థ్యానికి అనుగుణంగా నిధుల మంజూరుకు సిఫారసు చేయకపోవడంతో రూ.50 లక్షల వంతెన పనులు చేయడానికి ఎవరు ముందుకురావటం లేదు. దీంతో నిధులున్నా.. ఏడాది గడుస్తున్నా.. వంతెన నిర్మాణం ఊసే కనబడటం లేదు. రెండు నెలల కిందట వచ్చిన భారీ వర్షాలకు కల్వర్టు కోతకు గురై.. తక్షణ సాయం కింద రూ.4 లక్షలు మంజూరవటంతో మరమ్మతులు చేపడుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వంతెన నిర్మాణం చేపట్టి శాశ్వత పరిష్కారం చూపాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లామని పంచాయతీరాజ్‌శాఖ డీఈ లింగానాయక్ 'న్యూస్‌టుడే'కు వివరించారు.